


అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శనివారం 11 ఫిబ్రవరి 2023

ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడి మృతి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులకు అందిన ఫిర్యాదు వివరాల ప్రకారం మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన నాగపురి బాలయ్య వయసు 75 సంవత్సరాలు రోజు మాదిరిగానే బావి వద్దకు వెళ్లి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడడంతో వృద్ధాప్యం కావడంతో ఈత కొట్టలేని పరిస్థితిలో ఉన్నందున బావిలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులైన మేనల్లుడు జంగిడి బాలకృష్ణ ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన్ కుమార్ తెలిపారు.

317 జీవో ఉపాధ్యాయుల బదిలీ దరఖాస్తుల స్వీకరణ

నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్

2023 బదిలీ ప్రక్రియలో భాగంగా 317 జీవో ప్రకారం బదిలీ అయిన ఉపాధ్యాయులు తిరిగి బదిలీ కోసం దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వ అవకాశం కల్పించిందని డీఈఓ రాము శుక్రవారం తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు ప్రిస్టన్ పాఠశాలలో వర్జినల్ సర్వీసు రిజిస్టరు, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో తనిఖీ నిమిత్తం హాజరు కావాలన్నారు. ఈ నెల 12న దరఖాస్తు చేసుకున్న వారు 13న, 13న దరఖాస్తు చేసుకున్న వారు 14న, 14 కూడా దరఖాస్తు చేసుకున్న వారు 15న ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట ప్రిస్టన్ స్కూల్లో హాజరుకావాలన్నారు. బదిలీ దరఖాస్తు డీడీఓతో తనిఖీ చేయించుకోవాలని, ఆయన సంతకం లేని దరఖాస్తులను స్వీకరించబడవని తెలిపారు.

వరంగల్ ఏసీపీగా...

బోనాల కిషన్ బాధ్యతల స్వీకరణ




నవతెలంగాణ - మట్టెవాడ

వరంగల్ ఏసీపీగా శుక్రవారం బోనాల కిషన్ బాధ్యతలను స్వీకరించారు. మట్టేవాడ డివిజన్ కార్యాలయంలో గిరి కుమార్ కలకోట రిలీవ్ అనంతరం బాధ్యతలు తీసుకున్న ఆయన వరంగల్ సీపీ ఏవి రంగనాథ్ను పోలిస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. వరంగల్ పోలిస్ కమిషనరేట్ పరిధి పలు పోలిస్ స్టేషన్లలో బోనాల కిషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలను నిర్వర్తించి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. హనుమకొండ సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో భూపాలపల్లి జిల్లాకు డీఎస్పీగా పదోన్నతి పై వెళ్లిన ఆయన అక్కడి నుండి సిరిసిల్ల రాజన్న జిల్లాకు డీఎస్పీగా వెళ్లారు. అక్కడ నుండి డీజీపీ ఉత్తర్వుల మేరకు ఏసీపీగా వరంగల్ డివిజన్కు బదిలీ పై వచ్చారు.

వరంగల్ కళాకారులను ప్రోత్సహిస్తాం

- ఈనెల 26న జానపద కళాకారులకు ఆడిషన్స్
- కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

నవతెలంగాణ - హన్మకొండ

తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు ఎంతో మంది కళాకారులు తెలంగాణ అభివద్ధి కోసం తమ గళం వినిపిస్తున్నారని వారిని లోకల్ టు గ్లోబల్ వరకు ప్రోత్సహిస్తామని మాస్టర్ విద్యా సంస్థల చైర్మన్ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని మాస్టర్ జి డిగ్రీ కళాశాలలో ఈనెల 26న జరిగే జానపద కళాకారుల ఆడిషన్స్ కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలం నుండి వరంగల్ జిల్లా కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా తమ గళాన్ని వినిపించారని మన సంస్కృతి సాంప్రదాయాలు మర్చిపోకుండా ఉండేందుకే జానపద కళాకారులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. నూతన కళాకారులను ప్రోత్సహించడానికి ఈనెల 26 న హనుమకొండ హంటర్ రోడ్ లోని మాస్టర్ డిగ్రీ కళాశాలలో యు బ్లడ్ ఆధ్వర్యంలో లూట్ లోకల్ యాప్ వారు నిర్వహించే జానపద కళాకారుల ఆడిషన్స్ కి జిల్లా వ్యాప్తంగా కళాకారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. యు బ్లడ్ ద్వారా అనేక మందికి ప్రాణదానం కల్పిస్తున్న యు బ్లడ్ ఫౌండర్ యలమంచిలి జగదీష్ ను అభినందించారు. లూట్ యాప్ సిఎం ఓ రాజేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా కళాకారులను తమ యాపు ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొస్తామని ఈనెల 26న ఉదయం 10 గంటలకు మాస్టర్ జి డిగ్రీ కళాశాలలో జరిగే ఆడిషన్స్కు గాయని గాయకులు జానపద గీతాలలో మాత్రమే



ఆడిషన్స్ జరుగుతాయని కాబట్టి ఈ అవకాశాన్ని జిల్లాలోని గాయని గాయకులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాయకులు అర్థం కిరణ్ ,అనిత యాదవ్ , విచిత్ర తదితరులు తమ గళంతో ఆహుతుల్ని ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోలారం, అధ్యాపకులు సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన



నవతెలంగాణ-మల్హర్రావు

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ సుంకరి సత్యనారాయణ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత భవనం ఓసిపి డేంజర్ జోన్లో కోల్పోవడంతో నూతన భవన నిర్మాణం కోసం మండల పరిషత్ కార్యాలయం పక్కన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూ. 20 లక్షలతో భవన నిర్మాణానికి శంకుస్థావన నిర్వహించి పనులు ప్రారంభించినటు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, వార్డు సభ్యులు బండి స్వామి, ఆకుల సది, ఇందారపు సది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



హుండీ ఆదాయం రూ.5 లక్షలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని శ్రీహేమాచల లక్ష్మీనసింహాస్వామి ఆలయంలో సందర్శకులు 2022 నవంబర్ నుండి 2023 ఫిబ్రవరి 9 వరకు సమర్పించిన కానుకలు లెక్కించగా రూ.5లక్షల38వేల273 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో హుండీల లెక్కింపు ప్రారంభించారు. గర్భాలయం, చింతామణి, ద్వైత దేవతా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన హుండీలను లెక్కించినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయశాఖ పరిశీలకులు అనిల్ కుమార్ పర్యవేక్షణలో జరిగినట్లు తెలిపారు. లెక్కింపులో ఆలయ అర్చకులు, సిబ్బంది, శ్రీస్వామి సేవా ట్రస్టు మణుగూరు తదితరులు పాల్గొన్నారు.

12న పాలకుర్తి సభలో పంచాయితీ సిబ్బంది పాల్గొనాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామపంచాయితీ సిబ్బంది సమస్యల పరిష్కారానికై సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 12న పాదయాత్ర పాలకుర్తిలో ప్రారంభమవుతుందని, ప్రారంభ సభకు జిల్లాలోని పంచాయితీ సిబ్బంది మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పాదయాత్ర వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ నాయకత్వంలో పాదయాత్ర పాలకుర్తిలో ప్రారంభమై ఫిబ్రవరి 28న హైదరాబాదులోని



ఇందిరా పార్కులో ముగుస్తుందని తెలిపారు. 17 రోజులపాటు 300 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా తెచ్చిందని, లేబర్ కోడ్ లు గ్రామపంచాయితీ సిబ్బందికి నష్టమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అశాస్త్రీయంగా జీవో నెంబర్ 51 ద్వారా కార్మికులకు మల్టీపర్పస్ విధానంతో కనీస వేతనం 8500 గా నిర్ణయం చేసిందని విమర్శించారు. 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హోదా కల్పించాలని, పంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వాలని, దళిత బంధు పథకం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రత్నం అశోక్, బండ్ల అప్పిరెడ్డి లతో పాటు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



కళాకారుల జిల్లా అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-ములుగు

కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలో ఇటీవల కళాకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గోల్కొండ బుచ్చన్నను కేయూ విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేయు విద్యార్థి,ఉద్యమ నాయకులు డాక్టర్ పాలమాకుల కొమురయ్య,కత్తెరపల్లి దామోదర్, సుమన్, కుమార్, మాచర్ల శరత్ చంద్ర, డాక్టర్ మనోజ్ కుమార్, బైరపాక ప్రశాంత్, వీరు,తిరుపతి, విష్ణు అజిత్ తదితరులు పాల్గొన్నారు.

'మత్స్య కారులకు అవకాశం కల్పించాలి '

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఓల్డ్ బస్సు డిపో వద్ద నూతనంగా మార్కెట్లను నిర్మిస్తున్నారని, ఇందులో చేపల మార్కెట్ కూడా ఉన్నదని, ఇందులో చేపలను అమ్ముకోవడానికి స్థానికంగా 20 ఏండ్ల నుండి ఓల్డ్ బస్సు డిపో వద్ద, ఆర్అండ్బీ ఆఫీస్ ఎదురు రోడ్ పై చేపలు అమ్ముకుంటున్న మత్స్యకారులకు చేపలు అమ్ముకోవడానికి అవకాశం కల్పించాలని టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ కోరారు. శుక్రవారం సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఓల్డ్ బస్ డిపో చేపల అడ్డా మత్స్యకారులతో



కలిసి జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అంద చేసి ఆయన మాట్లాడారు. వరంగల్ నగరంలోని ప్రతి కార్పొరేషన్ డివిజన్లో రిటైల్ చేపల మార్కెట్ ఏర్పాటు చేసి మత్స్య కారులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీనిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్, ఓల్డ్ బస్సు డిపో చేపల అడ్డా మత్స్య కారులు చిరుత శ్రీలత, పోలు పద్మ, జంగిడి రాజిత, వనమాల, ముప్పారం ధనలక్ష్మి, గుండె పద్మ, సంగినేని స్వప్న, జల్లి వనమాల, జక్ర శిరీష, మౌటం రామ, దాసరి రాజేశ్వరి, మంజుల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ను గద్దె దించాల్సిందే : మాజీ ఎంపీ

నవతెలంగాణ- ములుగు

రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ను గద్దె దించాల్సిందేనని, రాబోయే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేయాలని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు రవీంద్ర నాయక్ పిలుపునిచ్చారు. పార్టీ ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ పార్టీ మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ బైకని మహేందర్ అధ్యక్షతన మండలంలోని శ్రీనగర్ లో శుక్రవారం నిర్వహించారు. జిలా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతుందన్నారు. సొమ్ము కేంద్రానిది సోకు కేసిఆర్ది అన్నారు. మూతపడ్డ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని రూ.6300 కోట్లతో ప్రధాని మోడీ పున ప్రారంభించారని అన్నారు. ఎన్టీపీసీ ద్వారా 8500 కోట్లతో 4000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేశారన్నారు. ప్రజా వైద్యం కోసం బీబీనగర్లో ఎయిమ్స్ ఆసుపత్రి ప్రారంభించారన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికలప్పుడు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. మల్లంపల్లి ప్రాంత సంపద దోచుకుంటూ ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, పార్లమెంట్ కో కన్వీనర్ దేవేందర్ రావు, నియోజకవర్గ నాయకులు కృష్ణ, రాజు నాయక్, జోహార్ లాల్ జిల్లా పాలనాధిఅధికారులు ఏనుగు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



స్వయం ఉపాధి పొందేందుకు కుట్టు శిక్షణ దోహదం చేస్తుంది

జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

నవతెలంగాణ-దేవరుప్పుల

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ మహిళా సాధికారతకు స్వయం ఉపాధికి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య పేర్కొన్నారు.మండల కేంద్రంలో మహిళలకు డిఆర్డిఏ ఆధ్వర్యంలో అందిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్య, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు తో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మహిళల ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటగా పాలకుర్తి నియోజకవర్గంలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని,అందుకు ఒక్కొక్కరికి 17 వేల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. మహిళలను శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శిక్షణ అనంతరం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం కుట్టు మిషన్ అందిస్తుందని తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక దృష్టి సారించి కుట్టుమిషన్ శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం,డిఆర్డిఏ ఏపిడి నూరుద్దీన్,తహసిల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి,ఎంపీడీవో సురేష్ కుమార్,ఏపీఎం వెంకట్ రెడ్డి,స్థానిక సర్పంచి ఈదునూరి రమాదేవి,ఎంపీటీసీ తోటకూరి రేణుకా కిష్టయ్య మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స.హ చట్టంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ - ములుగు

సమాచార హక్కు చట్టాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై ఓరియెంటేషన్ ప్రోగ్రాం సమాచార హక్కు చట్టం-2005 వివిధ సెక్షన్లపై జిల్లా అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శంకర్నాయక్ హాజరై మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లపై ప్రతి శాఖ అధికారి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ప్రతి కార్యాలయంలో పౌర సమాచార అధికారి



హోదా ఫోన్ నెంబర్ సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి కార్యాలయంలో 16 కాలం, 8 కాలం చాప్టర్ తో కూడిన రిజిస్టర్ తప్పనిసరి పాటించాలని అన్నారు. సమాచారం కోరిన వ్యక్తులకు 30 రోజులలో మొదటి అప్పీల్ కింద సమాచారం అందించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో 39 వేల కేసుల్లో 34 వేల పైచిలుకు కేసులను, ములుగు జిల్లాలో 140 అప్పీళ్లకు గాను 90 అప్పీళ్లను పరిష్కరించామన్నారు. మిగిలినవి త్వరలో పరిష్కారం చేస్తామని అన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్ రెవిన్యు వై వి గణేష్, డి ఆర్ ఓ రమాదేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ భాస్కర్, సమాచార హక్కు చట్టం కమిషనర్కు స్వాగతం పలికారు. సిపిఓ ప్రకాష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలి

- సీనియర్ జర్నలిస్ట్ దూలం రాజమౌళి

నవతెలంగాణ-భూపాలపల్లి

జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు వారికే కేటాయించాలని ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలని సీనియర్ జర్నలిస్ట్ దూలం రాజమౌళి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేపట్టిన నిరవధిక దీక్షలు శుక్రవారం నాటికి 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జర్నలిస్టులకు పూలమాలవేసి దీక్షను ప్రారంభించి మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పుల్లూరి రామయ్య పల్లి శివారు లో 141 సర్వే



నెంబర్లో 50మంది జర్నలిస్టులకు 2013లో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో పట్టాలు ఇచ్చారని తెలిపారు. కానీ, కలెక్టర్ పట్టాలను రద్దుచేస్తూ నోటీసులు ఇవ్వడం సరైంది కాదన్నారు. జర్నలిస్టులు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బోరు కూడా వేశారని తెలిపారు. విద్యుత్ మీటర్లు కూడా అమర్చారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయం ముందు 80 ఫీట్ల రోడ్డును కూడా వదిలి ఇళ్ల స్థలాల్లో కొంతమంది జర్నలిస్ట్ లు లక్షలు ఖర్చు పెట్టి ఇంటి నిర్మాణలు చేశారని తెలిపారు. ఇప్పటికైనా కలెక్టర్ వెంటనే స్పందించి పట్టాల రద్దు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే జర్నలిస్టుల పోరాటంలో ముందుండి పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.



మేడిగడ్డ బ్యారేజ్ వద్ద వాహన తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద శుక్రవారం పలమెల ఎస్ఐ అరుణ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాల్లో ప్రయాణించే వారి గుర్తింపు కార్డులను, లైసెన్సులను పరిశీలించి వదిలిపెట్టారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్, సీఆర్పీఎఫ్ పోలీసులు ఉన్నారు.



కంటి వెలుగుతోనే అంధత్వ నివారణ

మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

కంటి వెలుగుతోనే అంధత్వ నివారణ సాధ్యమవుతుందని,దీనిని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు ఏర్పాటు చేసిన కంటి వెలుగు సబ్ సెంటర్లో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గుండాల మురళీధర్ తో కలిసి కంటి అద్దాలను పంపిణీ చేసి వారు మాట్లాడారు. పట్టణంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహించే కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకొని ఉచితంగా కంటి పరీక్ష చేయించుకొని కంటి పరీక్ష అద్దాలను తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటివరకు 4 వేల 200 మందికి కంటి పరీక్ష చేశామని, 1211 మందికి దగ్గర చూపు అద్దాలు, 383 మందికి దూరం చూపు కంటి అదాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము,తూనం రోజా ప్రభుదాస్, డిపిఎంఓ వనాకర్ రెడ్డి, డాక్టర్ మీరాజ్, సిహెచ్ఓ రుద్రపతి విజయ్ కుమార్, డాక్టర్ జ్వలిత, డాక్టర్ సదానందం, వార్డు స్పెషల్ ఆఫీసర్ కనకరాజు, వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు దొంగరి శంకర్, నల్లపు రాజు, ఆప్తమెటిక్ భాస్కర్, సూపర్వైజర్ జయమని, కంటి వెలుగు సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడంలో నిర్లక్ష్యమెందుకు ?

- అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- ఆర్పిఐ జిల్లా అధ్యక్షురాలు ధరావత్ శాంత

నవతెలంగాణ-భూపాలపల్లి

డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేయడంలో పాలకులు అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు ధరావత్ శాంత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వెలిశాలపల్లి గ్రామ సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై నిరుపేదలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జిల్లాలు ఏరుపాటైన క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్గా ఆకునూరు మురళి విధులు నిర్వహిస్తున్నప్పుడే 2016లో నాణ్యతతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేశారని తెలిపారు. 2018లోనే పంపిణీ చేయాల్సిన ఇండ్లను ఇప్పటివరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. భూపాలపల్లి పట్టణంలో 30 సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో ఉంటున్నా, ఇంటి స్థలాలు లేక చాలా అవస్థలు పడుతున్న నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై గత నెల రోజుల క్రితం కలెక్టర్



కార్యాలయం ముందు నిరుపేద మహిళలతో కలిసి దీక్షలు చేపట్టడం జరిగిందని మాజీ కలెక్టర్ ఆకునూరి మురళితో కలిసి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు సమస్య వివరించినట్లు తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ పది రోజులలోగా ఇండ్లను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. దీంతో జనవరి 3న మాజీ కలెక్టర్ ఆకునూరి మురళి తో కలిసి మరోసారి నిరసన చేపడుతున్న క్రమంలో భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. చేసేదేం లేక పోలీస్ స్టేషన్ లోనే నిరసన చేపట్టడంతో స్థానిక తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ ఈనెల 10వ తేదీలోగా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. మరోసారి నిరుపేదలతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నాలుగవ అంతస్తు పై నిరసన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. అధికారులు పాలకులు స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ పి అవినాష్ సంఘటన స్థలానికి చేరుకొని శివరాత్రి లోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేస్తామని చెప్పినప్పటికీ నిరసన కొనసాగించారు . ఇండ్లు లేని నిరుపేదలు సుమారు 100 మంది పాల్గొన్నారు.

భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పేదలు నాలుగవ అంతస్తు పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భూపాలపల్లి ఎస్సై-1 బండి రామకృష్ణ, ఎస్సై-2 ప్రశాంత్, లతోపాటు పోలీస్ సిబ్బంది భారీగా చేరుకున్నారు. నిరసన విరమించాలని నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ విఫలం కావడంతో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం సాయంత్రం సొంత పూచి కత్తుపై విడుదల చేశారు.



జీవితంపై విరక్తి చెంది కిరాణా వ్యాపారి ఆత్మహత్య

నవతెలంగాణ-మల్హర్రావు



జీవితంపై విరక్తి చెంది ఓ కిరాణ వ్యాపారి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన తాడిచర్లలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, కొయ్యూరు పోలీసుల పూర్తి కథనం ప్రకారం రామిని రమేష్ (38) అనే కిరాణ వ్యాపారి ఇటీవల వ్యాపారం నడవకపోవడం, గిరాకీ పూర్తిగా పడిపోవడంతో కుటుంబ పోషణ భారమైంది. ఈ క్రమంలో జీవితం పై విరక్తి చెందిన వ్యాపారు ఇంట్లో ఎవరూ లేని సమయంలో శుక్రవారం తెల్లవారుజామున పురుగుల మందు తాగాడు. గమనించిన చుట్టుపక్కల గ్రామస్తులు చికిత్స కోసం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి రామిని రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కుమారస్వామి తెలిపారు.

నవతెలంగాణ
2
జయశంకర్-భూపాలపల్లి, ములుగు, జనగామ
శనివారం 11 ఫిబ్రవరి 2023

జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని అన్నారంలో రూ.20 లక్షలతో చేపట్టనున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం ఎంపీపీరాణి భాయ్ రామారావు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, సర్పంచ్ వేమునూరు రమాదేవి చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ రవీందర్ పంచాయతీ కార్యదర్శి, కారోబార్, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఆలయాన్ని ఎస్పీ సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయాన్ని శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వారిని ప్రధాన రాజగోపురం ముందు నుండి అర్చక స్వాములు మర్యాదపూ ర్వకంగా స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట డీఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సీఐ కిరణ్‌కుమార్, మహాదేవపూర్ కాళేశ్వరం ఎస్సైలు రాజుకుమార్, లక్ష్మణరావు ఉన్నారు.

శివరాత్రి మహోత్సవాల్లో నిర్లక్ష్యం వహించొద్దు

జిల్లా అదనపు కలెక్టర్ దివాకర, జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా నిర్లక్ష్యం తగదన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర్, జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షినిరాకేష్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం ఆలయ ఈఓ కార్యాలయంలో మహాశివరాత్రి జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అధికారులకు జాతర పనులపై పలు సూచనలు చేసారు. పరిశుభ్రత పాటిస్తూ, భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలిగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ విషయంలోనూ నిర్లక్ష్యం వహించొద్దన్నారు. జాతరకు తెలంగాణ రాష్ట్రంతో పాటు మహారాష్ట్ర , ఛత్తీస్‌ఘడ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి సందర్శకులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. సూచిక బోర్డులు ఏర్పాటు చేసి జాతరను విజయవంతం చేసే బాధ్యత అందరి పై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, జెడ్పి సీఈవో రఘువరన్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, ఎంపీపీ రానీ బాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత, సర్పంచ్ వేన్నపురెడ్డి వసంత, ఎంపీటీసీ మమత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మహాలక్ష్మి డోర్స్ అండ్ విండోస్ షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి : సీఐ

నవతెలంగాణ- ములుగు

నూతనంగా ఏర్పడిన ములుగు జిల్లాలో దినదినం ఎంతో అభివృద్ధి చెందు తూ ప్రజల అవసరాల కోసం ఏర్పాటుచేసిన మహాలక్ష్మి డోర్స్ అండ్ విండోస్ దుకాణంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు సీఐ మేకల రంజిత్ కుమార్ తెలిపారు. పీఎంఈజీపి పథకం కింద నర్సంపేట కెనరా బ్యాంకు సహకారంతో మాలోత్ సాయికుమార్, బానోత్ బద్రు ఏర్పాటు చేసిన ఈ షాపును సీఐ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. అభివృద్ధి చెందిన ములుగులో అనేకమంది వ్యాపారులు ఉద్యోగులు స్థిరపడుతున్నారని దానికి అనుగుణంగా నూతన గృహాలను నిర్మించుకుంటున్నారని అన్నారు. అలాంటి వారికి నాణ్యమైన డోర్లు, కిటికీలు ఇతర వస్తువులను అందించాలని సూచిం చారు. అలాగే చాలామందికి ఉపాధి కలుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ- ములుగు



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు ఆరోగ్య నియమాలు పాటించాలని ములుగు జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య సూచించారు. ములుగు జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ హైస్కూల్ లో శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ పెట్టం రాజు ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఎంహెచ్‌ఓ అప్పయ్య హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్య నియమాలను గురించి వివరించారు. విద్యార్థులు చేసిన వంటకాలు రుచి చూసారు. విద్యార్థులు తమ నైపుణ్యాలతో వివిధ రకాల వంటకాలను తయారు చేయడం, పండ్లతో వివిధ రకాల ఆకతులను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని మేడారం గ్రామ పంచాయితీ పరిధిలోని (కాలనీ) రెడ్డి గూడెం గ్రామాలలో ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన సంపంగి రాములమ్మ, మెండు యాదవ రెడ్డి బాధిత కుటుంబాలను శు క్రవారం బీజేపీ మండల ఉపాధ్యక్షులు సిద్దబోయిన పాపారావు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంత రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం, బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లేపు కిరణ్, ఇప్ప ప్రకాష్ రావు, పోరిక వెంకటరామ్, మాధరి శ్రీకాంత్, తాల్లపేళ్ళి లక్ష్మణ్ , మేడారం వార్డ్ మెంబర్ పోరీక జవహర్ లాల్, మండల సీనియర్ నాయకులు ఆలకుంట చిన్న కడారి పోషయ్య, గుర్రాల రాజిరెడ్డి, జవ్వ సతీష్, తదితరులు పాల్గొన్నారు.



వనదేవతలను దర్శించుకున్నరాష్ట్ర సమాచార కమిషనర్ శంకర్ నాయక్

నవతెలంగాణ- తాడ్వాయి

మేడారంలోని వనదేవ తలను రాష్ట్ర సమాచార కమిషనర్(ఆర్టిఐ) శంకర్ నాయక్ శుక్రవారం దర్శించు కున్నారు. ఎండోమెంట్ ఈవో ఆధ్వర్యంలో ఎండో మెంట్ అధికారులు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు ఆలయ సాంప్రదాయ ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలకగా సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక మొక్కలు చెల్లించారు. అనంతరం పూజారులు, ఎండోమెంట్ అధికారులు శంకర్ నాయక్‌కు ప్రసాదం అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గద్దెల ఆవరణలో ఆయన మాట్లా డుతూ జాతర ముగిసినప్పటికీ భక్తులు అధిక సంఖ్యలో రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, ప్రోటోకాల్ అధికారి బొప్ప సమ్మయ్య, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, పూజారులు కొక్కెర కష్ణయ్య, మునేందర్, సూపర్డెంట్ క్రాంతి, ఎండోమెంట్ సిబ్బంది బాలకష్ణ, రఘుపతి, రాజేశ్వరరావు, శ్యామ్, సంపత్, మధు, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు. కాగా తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, పస్రా ఏఎస్సై గాజుల సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉద్యోగుల సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఉద్యోగుల డీఏలు ఇవ్వాలని,జీతాలు 1వ తేదినే వచ్చేలా చూడాలని, 317 జీవో ద్వారా నష్టపోయిన వారి సమస్యను పరిష్కరించాలని మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శుక్రవారం అసెంబ్లీ సమావేశంలో డిమాండ్ చేశారు. ఉపాధ్యా యుల సర్వీస్ రూల్స్ తీసుకొచ్చి ప్రమోషన్ కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కోరుకుంటున్న పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సిపిఎస్ ను రద్దు చేయాలని కోరారు. 317 జీవో ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టపోయినవారి సమస్యను పరిష్కరించాలన్నారు. తెలంగాణ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ ను తీసుకురావాలని కోరారు. లెక్చరర్స్ కానీ డిప్యూటీ లెక్చరర్స్ గాని ఎంఈఓ లు గాని ఇతర చాలామందికి ప్రమోషన్లు లేకుండా ఉన్నాయన్నారు. భాషా పండితుల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి పాఠశాలలో కూడా ఆలోచించి పిఈటి పోస్టులను, వారికి ప్రమోషన్ కలిపించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఈహెచ్‌ఎస్ విధానం ద్వారా ఉద్యోగులకు నిమ్స్ ఆస్పత్రిలో తప్ప ఏ ఇతర ఆస్పత్రిలో అత్యవసర సమయంలో వైద్యానికి పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్ సంబంధించిన ప్రమోషన్లు గానీ బదిలీలు గాని జరగడం లేదన్నారు. కేజీబీవీ పాఠశాలలో హాస్టల్లో వార్డెన్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఉద్యోగుల మూడు డిఏ పెండింగ్ లో ఉన్నాయి వాటిని ఉద్యోగులకు అందించాలన్నారు. గత సంవత్సరం ఇచ్చిన పిఆర్సి ఎరియర్స్ ఇప్పటివరకు వారికి అందలేదని, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పదో తారీకు పదిహేను తారీకు రావడం జరుగుతుందన్నారు. ఇది కాకుండా వారికి ఇతర రావాల్సిన బెనిఫిట్స్ , రావడం లేదన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు.

కాలేజీలు, నిధులు మంజూరు చేయాలి

మహదేవపూర్ : మంథని నియోజకవర్గానికి పీజీ కాలేజ్ మంజూరు చేయాలని, మంథని డిగ్రీ కాలేజ్, మాహదేవ్ పూర్ డిగ్రీ కాలేజీలకు నిధులు మంజూరు చేయాలని, పాలిటెక్నిక్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ గ్రూప్ నిర్వహించాలని రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. తమ ప్రాంతంలోని మంథని డిగ్రీ కళాశాలలో అదనపు రూముల కోసం, మాహదేవ్ పూర్ డిగ్రీ కళాశాల లో కాంపౌండ్ వాల్ కోసం నిధులు కేటాయించాలని కోరారు. పాలిటక్నిక్ కళాశాల విద్యార్థులు మారుమూల ప్రాంతం నుంచి వచ్చి చదువుకుంటున్నారని, వారికి ఉన్నత చదువులకు ఉపయోగపడేలా డిప్లమా ఆఫ్ కంప్యూటర్ సైన్స్, ఐటీ తదితర కోర్సులు తీసుక రావాలని కోరారు. మంథని మున్సిపల్‌లో ఉర్దూ మీడియం పాఠశాలకు స్థలం కేటాయించాలని, మాహదేవ్ పూర్ ఉర్దూ మీడియం పాఠశాలకు నిధులు కేటాయించాలని కోరారు.

టీసీసీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో ఈ నెల 11 నుంచి 14 వరకు నిర్వహించనున్న టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, లోయర్ గ్రేడ్, హైయర్ గ్రేడ్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు డీఈవో పాణిని తెలిపారు. శుక్రవారం పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లతో డీఈవో కార్యాలయంలో సమావేశం నిర్వ హించారు. టైలరింగ్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కుట్టు మిషన్లు వారే తెచ్చుకోవాలని సూచించారు. హాల్ టికెట్లను www.bse.telangana. gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని డీఈవో కోరారు. మరిన్ని వివరాలకు ఏసీజీఇ జయదేవ్ 9912342270లో సంప్రదించొచ్చని తెలిపారు.





కాంగ్రెస్ కుటుంబాలను కాపాడుకుంటాం : గుమ్మడి సోమయ్య

నవతెలంగాణ-మంగపేట



ఆపదలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆదుకుని కాపాడుకుంటామని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య భరోసా ఇచ్చారు. శుక్రవారం మండలంలోని రమణక్కపేట గ్రామానికి పార్టీ సీనియర్ నాయకులు కాకి నాగ శ్రీను మతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని భరోసాఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సార్ ఖాన్, మండల ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అయ్యోరి యానయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకష్ణ, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పయ్యావుల బాబూరావు, పొట్రు సమ్మయ్య, బొనుగు సుబ్బారావు, కరకపల్లి సాంబమూర్తిలు పాల్గొన్నారు.



వితంతు మహిళా సంక్షేమంపై అసెంబ్లీలో చర్చించక పోవడం బాధాకరం

ఓమ్స్ డైరెక్టర్ సంద బాబు

నవతెలంగాణ - ములుగు

నిస్సహాయ స్థితిలో ఉండి అన్నిరంగాల్లో వెనుకబడిన వితంతు, ఒంటరి మహిళా కుటుంబాల సంక్షేమంపై సంబంధిత శాఖల మంత్రులతో పాటు, శాసనసభ సభ్యులు ఎవరూ కూడా అసెంబ్లీ సమావేశంలో ఊసెత్తక పోవడం బాధాకరమని వితంతు, ఒంటరి మహిళా సమస్యల సాధన సంక్షేమ సంఘం డైరెక్టర్ సంద బాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్, రేషన్ బియ్యం మీదనే వారి కుటుంబాలు గడవటం కష్టమనే విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. వితంతు ఒంటరి మహిళా కుటుంబాలు ఈ ఆధునిక కాలంలో కూడా సమాజ వివక్షతకు గురికావడం విచారకరమని, ప్రభుత్వం వారి పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ప్రత్యేకంగా విద్యావకాశాలు కల్పించి, వారి సంక్షేమం కోసం ప్రత్యేక మహిళా శాఖను ఏర్పాటు చేయాలన్నారు. సమాజ వివక్షత నుండి విముక్తి పొందినప్పుడే సాధారణ మహిళలతో సమానంగా ముందుకుసాగి వారి జీవనోపాధులను మెరుగు పరుచుకుంటారని అన్నారు. క్షేత్ర స్థాయిలో వితంతు, ఒంటరి మహిళా కుటుంబాల పరిస్థితి, వారి పిల్లల భవిష్యత్ అత్యంత దయనీయంగా ఉందని, ప్రభుత్వం అనుకున్నంత మెరుగ్గా వారి కుటుంబాలు లేవని ఆవేదన వ్యక్తంచేశారు. అత్యంత పేదరికంతో మగ్గి పోవడంతో పూట గడవటమే కష్టంగా మారిందని, ఇప్పటికైనా ప్రభుత్వం దష్టిసారించి వారి సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపకల్పన చేసి అమలుపరచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

బీఆర్‌ఎస్ నాయకులకు మతిభ్రమించింది

కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ రమేష్

నవతెలంగాణ- ములుగు



టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్ రెడ్డి యాత్రకు ప్రజా స్పందన చూసి బిఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించి ఓర్వలేక విషం కక్కుతూ మాట్లాడటం సరైంది కాదని కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ బొమ్మకంటి రమేష్ ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాట్లాడిన విషయంలో మీరు చేస్తున్న రాద్ధాంతం ఎంటని, మీ రాష్ట్రం లో మీ పార్టీ ఎంపీ లు ఉంటారని, కనీసం గిరిజన యూనివర్సిటీ గురించి మాట్లాడారా అని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో దోస్తీ ఉందని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ములుగు కు గిరిజన యూనివర్సిటీ కేటాయించింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. ములుగు జిల్లా కు సమ్మక్క సారలమ్మ జిల్లాగా నామకరణం చెయ్యడం, మల్లంపెల్లి మండలం చెయ్యడం బీఆర్ఎస్ నాయకులకు ఇష్టం లేదన్నారు. గిరిజన యూనివర్సిటీ కి స్థలం కేటాయించామని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఎందుకు ఒత్తిడి తీసుకు రావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మేడారం జాతర అభివృద్ధి జరిగిందనీ,రేవంత్ రెడ్డి మొదటి అడుగు బీఆర్ఎస్ నాయకుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తున్నాయన అన్నారు. అంబేద్కర్ ని అడ్డు పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులు కొత్త నాటకానికి తెర లేపారన్నారు. బీఆర్ఎస్ పాలనలో దళితుల పై మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ములుగు జిల్లా ఉద్యమంలో వారు ఎక్కడా లేరని, అన్నారు. త్యాగాలు తమవి బోగాలు మీవా అన్నారు. రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఖబర్ధార్ అని హెచ్చరించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన ఒక హామీ నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు.

శివరాత్రి మహోత్సవానికి కలెక్టర్, ఎస్పీలకు ఆహ్వానం

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో నిర్వ హించనున్న శివరాత్రి మహోత్సవానికి కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జే సురేందర్ రెడ్డి లకు శుక్రవారం ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఎస్పీ కార్యాలయంలో శివ కళ్యాణ మహోత్సవ గోడ పత్రికలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా శివరాత్రి మహోత్సవాలకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని కలెక్టర్, ఎస్పీలు హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, అర్చకులు నరేష్ కోట గుళ్ళు ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్‌గౌడ్, కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్‌గౌడ్, దేవర ముత్తు తదితరులు పాల్గొన్నారు.


అసెంబ్లీలో ఎమ్మెల్యే సీతక్క తీరు ద్వంద నీతికి నిదర్శనం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ - ములుగు

రెండు నాల్కల ధోరణి అవలంబిస్తూ, ములుగు జిల్లా ప్రజలను ఎమ్మెల్యే మభ్య పెడుతున్నరాని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే దనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ నాయకుల పట్ల విమర్శలు చేస్తు, అసెంబ్లీ సమావేశాలో ములుగు జిల్లా అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేసిన కృషికి కృతజ్ఞతలు తెలపడం ఎమ్మెల్యే ద్వందనీతికి రెండు నిదర్శనమన్నారు. జిల్లా ప్రజలు, విద్యార్థులు, మేధావులు, నాయకులు, ఎమ్మెల్యే మాట్లాడే విధానం తీరు గురించి ఆలోచించాలని గుర్తు చేశారు. రాష్ట్రంలో దొరల పాలన, గడీల పాలన, రాక్షస పాలన నడుస్తుందని అసెంబ్లీ వెలుపల, ములుగు జిల్లా ప్రజల్లో విమర్శిస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ములుగు జిల్లాకి ఏటూరు నాగారంలో డయాలసిస్ సెంటర్, అగ్నిమాపక కేంద్రం, ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీ ప్రకటిస్తూ అనేక విధాలుగా అభివద్ధి చేస్తున్నందుకు కతజ్ఞతలు చెప్పి రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని పేర్కొనడం సరికాదన్నారు. ములుగు జిల్లాలో ఏకపక్షంగా దళిత బంధు పథకాన్ని పంపిణీ చేసిన మీరు ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంతకుముందు లాగా ఆదివాసి,గిరిజనులను, వెనుకబడిన తరగతుల వారిని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఉపయోగించుకుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని జోస్యం చెప్పారు.







కమిషనర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ చిత్రపటానికి శుక్రవారం కాశిబుగ్గలో అసద్ (వికలాంగుడు) పాలాభిషేకం చేశా డు. కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన అసద్ తన పూర్వీకుల నుండి వచ్చిన ఇంటిలో గత 40 సంవత్సరాలుగా జీవిస్తుండగా ఇదే ప్రాంతానికి చెందిన యాదగిరి అనే వ్యక్తి కబ్జా చేయాలని చూడగా ఇంతేజర్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ జరిపిన పోలీసులు యాదగిరి తప్పుడు పత్రాలతో అసద్ ఇంటిని ఖాళీ స్థలాన్ని కబ్జా చేయాలని చూడటం వాస్తవమేనని తెలియడంతో నిందితుడిని అరెస్టు చేశారు. ఈసందర్భంగా అసద్ మాట్లాడుతూ వరంగల్ సిపి రంగనాథ్ చొరువతో తన భూమి కబ్జాదారుల నుండి తనకు వచ్చిందని ఆనందం వ్యక్తం చేసాడు.

నూతన వధూవరులని ఆశీర్వదించిన ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి, చర్లపల్లి, నార్లపూర్, ముస్త్యాలపల్లి గ్రామాలకి చెందిన నూతన వధూవరులని ఆశీర్వదించి చల్లా కానుకని అందచేసిన పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు భీముడి నాగిరెడ్డి, నందికొండ జయపాల్ రెడ్డి, కోడెపాక కరుణాకర్,సుధాటి వెంకన్న, గ్రామ సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మోతిలాల్



నవతెలంగాణ-కాశిబుగ్గ

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శుక్రవారం ముఖ్యమంత్రి కెసిఆర్‌ను తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు భూక్య మోతిలాల్ హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో పని చేస్తున్న ఇప్పటివరకు సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్ట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకాలంలో పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపును విజయవంతం చేశానని ఈక్రమంలో ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా పోలీసులు పెట్టిన కేసులకు ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి తన బయోడేటాను సమర్పించారు.

మైనార్టీ విద్యార్థులను గురుకులంలో చేర్పించాలి



నవతెలంగాణ-పర్వతగిరి

నిరుపేద మైనార్టీ విద్యార్థులను గురుకుల పాఠశాలలో చేర్పించాలని ఎంపీపీ కమల అన్నారు. మండలంలో ని సోమారం గ్రామాన్ని శుక్రవారం వర్ధన్నపేట గురుకుల పాఠశాలబాధ్యులు శివాజీ, వెంకన్నలు విద్యార్థుల ప్రవేశాల కోసం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కమల పాల్గొని మాట్లాడారు. అ నంతరం శివాజీ, వెంకన్నకు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం రూ.1.20 లక్షలు వెచ్చించి చదివిస్తుందన్నారు. ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలను ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడా లని వారు కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాపాక రేణుక, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యు డు మహమ్మద్‌సర్వర్, గోరుగుట్టతండా సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్, రైతు బంధు సమన్వయకమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి మహమ్మద్ అలీ, మాజీ సర్పంచ్ వాహెదా, గ్రామస్తులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కమల అన్నా రు. మండలంలోని సోమారం గ్రా మంలో శుక్రవారంకంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ఈ కార్య క్రమంలో జెడ్పీకో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్, రైతుబంధు కన్వీనర్ చిన్న పాక శ్రీనివాస్, సర్పంచ్ రాపాక రేణుక,గొరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్ననాయక్, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ అలీ, మాజీ సర్పంచ్ వాహెదా,మెడికల్ ఆఫీసర్ అర్చన, వైద్య సిబ్బంది మల్టీ వర్కర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు



నవతెలంగాణ-దామెర

దామెర మండలం పసరుగొండ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ను చూసి ఓర్వలేని కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఈనగాల వెంకట్రా మిరెడ్డి అసత్యపు ఆరోపణలు చేస్తూ నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని స్థా నిక సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య అన్నారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పసరుగొండ గ్రామ అభివద్ధి కోసం ఎమ్మెల్యే చాలా ధర్మారెడ్డి సహకారంతో అనేక విధాలుగా కృషి చేస్తున్నారని గ్రామంలో వైకుంఠధామం. చెత్త డంపింగ్ యార్డ్, పల్లె ప్రకతి వనం .క్రీడా మైదానాలను నెలకొల్పడమే కాకుండా గ్రామంలోని సిసి రోడ్లను నిర్మించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. వైకుంఠధామము చెత్త డంపింగ్ యార్డ్ పనులు కాంగ్రెస్ నాయకులకు కనిపించలేదా అన్నారు. కళ్ళు మూసుకొని విమర్శలు చేయటం ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు మానుకోవాలని ఇతవు పలికారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు మంద రమేష్, మేడిపల్లి బుచ్చయ్య, ప్రశాంత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని జెడ్పీఎస్ఎస్ గోపనపల్లి హెచ్ఎం జి.లింగమూర్తి అన్నారు. గోనెమల్లయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ పరీక్షలో జిల్లాస్థాయిలో ఆరవ స్థానంలో నిలిచిన గోపనపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థి బోయిని శివమణి పరీక్షలో పా ల్గొన్న తుపాకుల అన్వేష్‌ను శుక్రవారం ఉపాధ్యాయులు అభినందిం చారు. వారికి ట్రస్ట్ తరపున అందజేసిన నిఘంటువు, జ్ఞాపికను శివమణికి 'నీ గమ్యం నీ చేతిలో' అనే పుస్తకాన్ని అన్వేష్‌కు హెచ్ఎం లింగమూర్తి, ఉపాధ్యా యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్, ఎండి. అబ్దుల్ గఫార్, వి.వాసవి, పి.కుమారస్వామి, ఎండి.ఫరీద్, వి.సదానందం, శ్రీధ ర్, పీఎస్‌హెచ్ఎం టి.పూర్ణచందర్ రావు, కె.ప్రణయ్ కుమార్, ఎం.దామోదర్, జి.కరుణాకర్, కె.శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

శివ స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-వేలేరు

శుఉకవారం రోజున జంగా జన్మదిన వేడుకల సందర్భంగా వేలేరు వేలేరు ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్-సులోచన దంపతులు బిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. అనంతరం సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ మండల కేంద్రం వేలేరులోని రుద్ర రామేశ్వరస్వామి ఆలయంలో జంగా రాఘవరెడ్డి 58వ జన్మదిన వేడుకల సందర్భంగా దాదాపు 50 మంది స్వాములకు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జంగా రాఘవరెడ్డి, గ్రామప్రజలు ఆయురా రోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగుతూ ఉండాలని ఆ దేవుడిని ఆశీస్సులు ఎల్ల వేళలా తమపైఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. కార్యఉకమంలో వార్డుమెంబర్ బైరి అనిల్, యువకులు సలీంమాలిక్, అక్కల ప్రశాంత్, శివ భక్తులు పాల్గొన్నారు.

బిల్డింగ్ పరిమిషన్ కోసం ఎదురు చూపులు



- తనిఖీల పేరుతో కాలయాపన చేస్తున్న అధికారులు
- కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న బాధితులు

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ పర్మిషన్ సులువుగా పొందేందుకు టీఎస్ బీపాస్‌ను 2019లో ప్రవేశపెట్టింది. బిల్డింగ్ పర్మిషన్ కోసం టీఎస్ బిపాస్ కింద అప్లై చేసిన 21 రోజుల్లో బిల్డింగ్ పర్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్నాప్పటికీ పర్మిషన్ సులువుగా రావడం లేదు. సంబంధిత కొంతమంది అధికారుల వెరిఫికేషన్ చేయడం మాత్రం తీవ్రంగా జాప్యం చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. బిల్డింగ్ పర్మిషన్ అప్లై చేసిన తర్వాత ముందస్తుగానే డబ్బులను ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. కానీ సంబంధిత అధికారులు సరియైన సమయంలో పర్యవేక్షణ చేయక నెలలతరబడి బాధితులు కార్యాలయాలు చుట్టు తిరిగినప్పటికీ ఆ ఫైలు క్లియర్ కావడం లేదనీ తీరా ఏదోఒక సాకుతో ఫైల్‌ను క్యాన్సిల్ చేయడం జరుగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్డింగ్ పర్మిషన్ ఫైల్ క్యాన్సిల్ అయితే వెంటనే డబ్బులు తిరిగి బిల్డింగ్ పర్మిషన్ అప్లై చేసుకున్న వారి ఖాతాలో జమ కావాలి. కానీ రిఫండ్ టేబుల్ డబ్బులు కూడా తిరిగి రావడానికి నెలల తరబడి బాధితులు ఎదురుచూస్తున్నారు సంబంధిత అధికారులను అడిగిన పర్యవేక్షణ చేసిన తర్వాత షోకాస్ నోటీసి ఇచ్చిన తర్వాత అప్పుడు మాత్రమే డబ్బులు పడతాయని అధికారులు ఒక వైపు చెప్తున్నారు. కానీ డిప్యూటీ కమిష నర్లు పన్నుల విభాగం, న్యూఅసెస్మెంట్ ఫైల్స్‌తో తలలు పట్టుకుంటున్నారంటే, టీఎస్‌బిపాస్ ఫైళ్లను వారికే అప్పజెప్ప డంతో డిప్యూటీ కమిషనర్లు పర్యవే క్షణ చేయలేక కొంత మేరకు ఫైల్‌లో పెండింగ్ ఉంటున్నాయేమో అనే సందేహాలు కలగకమానదు. చాలా నెలల తరబడి ఫైల్ పెండింగ్‌లో ఉండడం వల్ల బాధితులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని సమయంతో పాటు డబ్బు ఖర్చవుతుంది. కానీ సమస్యమాత్రం ఎ రిష్కారం కావడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఏది ఏమైనప్పటికీ డిప్యూటీ కమిషనర్ త్వరగా పర్యవేక్షణ చేసి అన్ని పత్రాలు సరిగా ఉంటే వెంటనే బిల్డింగ్ పర్మిషన్లు ఇవ్వాలని, ఒకవేళ బిల్డింగ్ పర్మిషన్ క్యాన్సిల్ అయితే త్వరగా పర్యవేక్షణ చేసి తిరిగి డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిందిస్థాయి అధికారులు పర్యవేక్షణ చేసినప్పటికీ డిప్యూటీ కమిషనర్ స్పెషల్ ఎంక్వయిరీ పేరుతో ఫైళ్లను పెండింగ్ పెడుతున్నాడని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న బిల్డింగ్ పర్మిషన్లను ఫైళ్లను అప్రూవల్ చేయాలనీ, లేదా క్యాన్సిల్ అయిన బిల్డింగ్ పర్మిషన్ ఫైళ్లకు డబ్బులు తిరిగి జమ ఎందుకుచర్యలుచేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఏడు నెలలైనా ఫైల్ కదలట్లే : సాంబరాజు, బాధితుడు

బిల్డింగ్ పర్మిషన్ కోసం ముందస్తుగా రూ. 2.7 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాం. రోడ్డుకు ఇంటికి 90 ఫీట్లదూరం స్థలానికి రోడ్డు డీవియేషన్ పేరుతో బిల్డింగ్ పర్మిషన్ క్యాన్సిల్ చేశారు. షోకాస్ నోటీస్ కూడాఇచ్చారు. నెలల తరబడి నుండి కోసం రిఫాండబుల్ కోసం కార్యాలయంలో చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ఇంతవరకు ఫైల్ పర్యవేక్షణ పేరుతో జాప్యం అవుతున్నది. త్వరగా డబ్బులు రిఫెండబుల్ కావాలి.

సరైన పత్రాలతో పరిమిషన్ కు అప్లై చేసుకోవాలి : శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ కమిషనర్

టీఎస్ బిపాస్ అప్లై చేసుకునేటప్పుడు అన్ని సరైన పత్రాలు తో బిల్డింగ్ పర్మిషన్ అప్లై చేసుకోవాలి. ఏదైనా చిన్న చిన్న పొరపాట్లు జరుగుతే టి ఎస్ బి పాస్ లో మీరు చెల్లించిన డబ్బులు రావడానికి మొదటగా షోకాస్ నోటీస్ ఇచ్చిన తర్వాత డబ్బులు రిఫండ్ డబ్బుల్ అవుతాయి.

ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం చేయాలి

వరంగల్ జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

ఆర్ఎంపీలు, పీఎంపీలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని వరంగల్ జిల్లా జడ్పీచైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ఎస్వీకేకే ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్‌అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆ విష్కరణ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఎంపి, పిఎంపిలు పరిమితికిమించి వైద్యం చేయవద్దన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించేది ఆర్ఎంపి లేనని పేర్కొన్నారు. గ్రామాలలో పేద ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతున్నారంటే ప్రధాన కారణం ఆర్ఎంపిలే అని అన్నారు. ప్రభుత్వం నుంచి ఆర్ఎంపీలకు తగిన గుర్తింపు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ వైద్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ సాయి కష్ణ, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు అబ్బు ప్రకాష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజే రాజేందర్, సంఘం మండల అధ్యక్షులు కానుగుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి అబ్బు జయపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు కందగట్ల అనిల్, కోశాధికారి చెక్క బిక్షపతి, సహాయ కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, ఆర్ఎంపి, పీఎంపీలు పాల్గొన్నారు.

జూడో ఛాంపియన్‌షిప్ పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కాజీపేట

ఏడవ తెలంగాణ సబ్- జూనియర్ కెడిట్ అంతర్ జిల్లా జూడో ఛాంపియన్షిప్ పోటీలలో మడికొండ నందు గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల జూడో క్యాంప్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి పథకాలు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను వరంగల్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారిని విద్యా రాణి, హనుమకొండ జిల్లా సమన్వయ అధికారిని డి.ఉమామహేశ్వరి లు అభినందించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సబ్-కెడిట్ అంతర్ జిల్లాస్థాయి జూడో ఛాంపియన్షిప్ 2023 ఫిబ్రవరి నెల 7, 8వ తేదీలలో కరీంనగర్‌లోని అంకమ్మ తోట లో నిర్వహించడం జరిగింది. పోటీలలో మడికొండ సిఓఈ గురుకుల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించడం జరిగింది.అండర్ 32 కేజి అక్షిత, 57 స్పందన, 52 గంగోత్రి, 63 ప్రగతి, 48 దివ్య, 44 అనుష, 57 బేబీలతా విద్యార్థినిలు బంగారు పతకాలను, నిరీక్షణ, కీర్తి, నక్షత్ర, అంజలి, అర్చన, దీపిక, నక్షత్ర లు వెండి పథకాలు, శ్రావణి, హన్సిక, సాయి చరణ్యసాయి, రశ్మిత, సాయిప్రీతి, చరిష్మా, కపలు కాంస్య పతకాలను సాధించారు.

ఈనెల 17 నుండి 22 వరకు చెన్నైలో జరిగే జాతీయ స్థాయి జూడో చాంపియన్షిప్ 2023 పోటీలకు అక్షిత, స్పందన, దివ్య, అనూష, బేబీ లతా, గంగోత్రి, ప్రగతిలు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు ప్రతిపని కనబరిచి బంగారు పతకాలు సాధించడం పాఠశాల గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కోచ్ నాగరాజు, పిడి పద్మ, పిఈటి సరిత అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్టుగుట్ట ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-కాజీపేట

మెట్టుగుట్ట దేవాలయాన్నిమరోయాదాద్రి రీతిలో తీర్చిదిద్దడానికి తనవంతు కృషి చేస్తానని వర్ధ న్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆరూరి రమేష్ అన్నారు. మడికొండ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేవస్థాన నిధులు రూ.6.98 కోట్లతో నిర్మించనున్న దేవాలయ ప్రాకార మండపం, రాజగోపురాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పనులకు శంకుస్థా పనచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణకాశీగా పేరుగాంచిన మెట్టుగుట్ట దేవాలయ అభివద్ధికి నిరంతరం కషి చేస్తున్నట్లు తెలిపారు. 6 కోట్ల 98 లక్షలతో ప్రాకార మండపం రాజగోపాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. యాదగిరిగుట్ట రీతిలో దేవాలయాన్ని తీర్చిదిద్దడానికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.

అతి త్వరలో రూ.23 కోట్ల నిధులు కేటాయిస్తూ దేవాలయ విశిష్టతను ప్రజలకు తెలియజేయడానికి, గుట్టపై 100 గదుల సత్రం, పర్యాటకుల కొరకు 10 కాటేజీలను నిర్మించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. జరగనున్న మహాశివరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మునిగాల సరోజన, ఆవాల రాధిక రెడ్డి, ఇండ్ల నాగేశ్వర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, ఈవో శేషు భారతి, ఆలయ కమిటీ చైర్మన్ దువ్వ నవీన్, డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్ కుమార్, నాయకులు పోలేపల్లి రామ్మూర్తి, మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖకృష్ణ, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కంకణాల సంపత్‌రెడ్డి, కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు, ఆలయ పూజారులు,అధికారులు పాల్గొన్నారు.

964 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని పేదలకు ఇవ్వాలి

సీపీఎం నాయకులు మంద సంపత్



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జూపార్క్ ఎదురుగా ఉన్న 964 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని అక్కడ గుడిసెలు వేసుకున్న పేదలకు ఇవ్వాలని సిపిఎం నాయకులు మంద సంపత్ డిమాండ్ చేశారు. గురువారం జూపార్కు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెం.964 లో సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని ఉంటున్న ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ భూములను భూకబ్జా దారులు మరియు రియల్ఎస్టేట్ వ్యాపారుల నుండి రక్షించాలని అలాగే ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని ఉన్న పేద ప్రజలకు జి వో 58 ప్రకారం పట్టాలు యివ్వాలని సీపీఎం హనుమకొండ జిల్లాకమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ఇండ్లులేని నిరుపేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇస్తాము అని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని, నగరంలో యేండ్ల తరబడి నివసిస్తున్న ప్రజలు ఇంటి కిరాయి కట్ట లేక ఇబ్బంది పడుతున్నారన్నారు అని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుంటున్న అధికారులు పట్టిచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారికి పట్టాలివ్వాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దూడపాక రాజేందర్, అలకుంట్ల మల్లయ్య, కంచర్ల కుమరస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు, మరియు గుడిసేవాసులు పాల్గొన్నారు.

డ్రిప్ పరికరాలను వెంటనే అందించాలి

హార్టికల్చర్ సిబ్బందిని నియమించాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

రైతులకు సబ్సిడీపై అందిస్తున్న డ్రిప్ పరికరాలను టైమ్‌బాండ్ లోపు త్వరితగతిన అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. అసెంబ్లీ సమావేశంలో శుక్రవారం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫామాయిల్‌పంట సాగు ప్రోత్సహించడానికి అనేకచర్యలు తీసుకుంటుందని అన్నారు. పామాయిల్ సాగు విస్తీర్ణం పెరగడానికి రైతులతో క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించేందుకు హార్టికల్చర్ శాఖకు నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. పామాయిల్ సాగుకు సంబంధించిన హార్టికల్చర్ శాఖకు సరైన సిబ్బంది లేరని, సిబ్బందిని నియమించాలని సంబంధిత మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నీ కోరారు. వ్యవసాయ, హార్టికల్చర్ శాఖలను ఒకేశాఖ కిందికి తీసుకురావాలని, అధికారులు సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ కోసం రైతులు డీడీలు చెల్లిస్తున్న కంపెనీ యజమాన్యం జాప్యం చేస్తుందని, డబ్బులు చెల్లించిన 15 రోజులు, నెల రోజుల్లోపు టైం బాండ్ లోపు పరికరాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పామాయిల్ సాగులో అంతర్ పంటలు కొబ్బరి, గంధం, టేకు మొక్కలు సబ్సిడీపై అందజేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి నిరంజన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

ఎస్ఎస్‌సీ విద్యార్థులకు అవగాహన సదస్సులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రశ్నాపత్రంపై ఈ నెల 13 న అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల నోడల్ ఆఫీసర్ జి.లింగారెడ్డి తెలిపారు. ఈ నెల 13 వ తేదీన పర్వతగిరి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు పర్వతగిరి ఉన్నత పాఠశాలలో, 14నఏనుగల్,కొంకపాక కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు కొంకపాక ఉన్నత పాఠశాలలో, 15న సోమారం ట్రైబల్ పాఠశాల విద్యార్థులకు అదే పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించబడునని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ప్రతి సబ్జెక్టుకు సంబంధించి శిక్షణ పొందిన ఏడుగురు రిసోర్స్ పర్సన్‌లు ప్రశ్నాపత్రం సరళిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులో అందరు విద్యార్థులు పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు.

యోగాతోనే ఆరోగ్యం

నవతెలంగాణ-శాయంపేట

ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యవంతంగా జీవిస్తారని యోగ ట్రైనర్ కృష్ణ నాయక అన్నారు. యోగపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి మైసూర్లో ప్రారంభించిన పాదయాత్ర నాలుగు నెలలుగా కొనసాగుతూ శుక్రవారం మండలంలోని మాందారిపేట స్టేజి వద్దకు చేరుకున్నాడు. కాంగ్రెస్ యూత్ నాయకులు సాదు నాగరాజు, అనిల్ సాధారంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కృష్ణనాయక మాట్లాడుతూపాఠశాల విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. యోగా ద్వారా అన్ని రకాల వ్యాధులను నయం చేసుకోవచ్చునన్నారు. యోగపై అవగాహన కల్పించడమే ధ్యేయమని తెలిపారు.

విద్యార్థులకు పార్టిసిపేషన్ పత్రాల అందజేత

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల ఆన్లైన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు విద్యార్థులకు పార్టిసిపేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఒక్కో టీంకు నలుగురు విద్యార్థులు చొప్పున 5 టీములుగా 20 మంది విద్యార్థులు ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారని అన్నారు. 20 మంది విద్యార్థులకు పార్టిసిపేషన్ ప్రశంస పత్రాలు రాగా, వారికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఎండి అబ్దుల్లా, సైన్స్ టీచర్ సత్యప్రసాద్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారుల వేధింపులతో ఆత్మహత్యే శరణ్యం

నడికుడ సర్పంచ్ ఊర రవీందర్‌రావు






నవతెలంగాణ-నడికూడ

ఉత్సాహంగా ఊరి అభివద్ధి కోసం కషి చేద్దామని వచ్చిన సర్పంచ్లకు అధికారుల వేధింపులతో దినదిన గండంగా మారింది. నడికూడ మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ ఊర రవీందర్‌రావు గ్రామ అభివృద్ధి కోసం, బడి పిల్లల ఆరోగ్యం కోసం నిర్మించిన మరుగుదొడ్ల డబ్బులు ఇంత వరకు కూడా చెల్లించకుండా వేధింపులకు ఏఈ రాజు గురిచేస్తున్నటుల సర్పంచ్ రవీందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ 2020 సంవత్సరంలో టీఎస్ ఈడబ్ల్యుఐ డిసి పథకంలో భాగంగా రూ.5 లక్షల వ్యయంతో పాఠశాలలో బాల బాలికలకు నూతనంగా మరుగుదొడ్ల నిర్మించడం జరిగిందని తెలిపారు. ఆ పనులకు వెంటనే రూ.1.30లక్షలు చెల్లించారని, మిగతా డబ్బులు చెల్లించకుండా తనను ఏఈ రాజు ఇప్పటివరకు కూడా బిల్లులు చేయకుండా అడిగిన తెల్లారి వాయిదా చెపుతూ దాటవేస్తున్నాడని తాను ఎక్కువ వడ్డీ కి డబ్బులు తీసుకువచ్చి నిర్మాణాలు పూర్తిచేసిన డబ్బులు చెల్లించకుండా వేధింపులకు గురి చేయడంతో తనకు ఆత్మహత్య శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు వెంటనే స్పం దించి ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకొని, చేసిన పనులకు బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరారు.

13న కలెక్టరేట్ల ఎదుట నిరసన : బైరి రవికృష్ణ



నవతెలంగాణ-హనుమకొండ

బీసీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు బడ్జెట్ లో 2శాతం నిధులు కేటాయించాడన్ని నిరసిస్తు ఈ నెల 13న సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన, పూలే, అంబేద్కర్ వీగ్రహాల వద్ద బడ్జెట్ పత్రాలన్ని దగ్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో శుక్రవారం హనుమకొండలో ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో రెండు శాతం నిధులు కేటాయించి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు. బీసీల బడ్జెట్‌ను రూ.6,229 కోట్ల నుంచి రూ.50వేల కోట్లకు పెంచాలని, రూ.45 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో రూ.2వేల కోట్ల నుంచి లక్ష కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జాతిజనగణలో బీసీల కులగణన చేపట్టాలని కోరారు. జనాభా తమాషా ప్రకారం బీసీల రిజర్వేషన్ 29శాతం నుం చి 50శాతం వరకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని పులిగిల్లలో చెన్న ఉప్పలయ్య ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలకుర్తి సదానందం, జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ బొల్లే బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు చింతిరెడ్డి సాంబరెడ్డి, పాడి ప్రతాపరెడ్డి, మాదారం పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, సర్పంచ్‌ల ఫోరంఅధ్యక్షులు తిప్పర్తి సాంబశివ రెడ్డి, భీముడి నాగిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నల్ల రాజిరెడ్డి, ఇనుగాల ఐలయ్య, లక్ష్మణరావు, మయూరి రవీందర్ రెడ్డి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



నవతెలంగాణ-హన్మకొండ

ఈనెల 17 సాయంత్రం ఐదు గంటల నుండి హన్మకొండ హైదరాబాద్ చారి కాంపౌండ్ లో ఇండస్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న మహాశివరాత్రి ఆధ్యాత్మికసంస్కృతిక సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని భద్రకాళి దేవస్థానం ప్రధాన పూజారి భద్రకాళి శేషు అన్నారు. శుక్రవారం హనుమకొండ హరిత హెూటల్లో ఇండస్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న మహాశివరాత్రి ఆధ్యాత్మిక సంస్కృతిక సమ్మేళన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విండోస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా హాజరైన భద్రకాళి శేషు కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ వరంగల్ నగరం శైవ క్షేత్రాలకు నిలయమని ఆధ్యాత్మిక కార్యక్రమాలను వరంగల్ ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని అన్నారు. అనంతరం రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని కాపాడడం కోసం గత మూడేళ్లుగామహాశివరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలు 18న సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమై తెల్లవారుజామున 4 గంటల వరకు జరుగుతాయన్నారు ఈ కార్యక్రమాలకు ప్రముఖ ప్రవచకుడు మాడుగుల నాగఫణి శర్మ ప్రముఖ సన్నిధి గజం విజయేంద్రప్రసాద్ సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ, గాయకులు మోహన భోగరాజు మాట్ల తిరుపతి దీపు లక్ష్మి సత్యభామ తదితరులు హాజరవుతారని అన్నారు. లింగోద్భవ కాలంలో సప్త హారతి పేరుని శివతాండవం రుద్రాభిషేకలు జరుగుతాయని అన్నారు.

ఐసిఏఐ నూతన కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మట్టెవాడ

ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా వరంగల్ జిల్లా కార్యాలయాన్ని వేణురావు కాలనీ నుండి హంటర్ రోడ్డులోని సాయి నగర్ లో నూతనంగా నిర్మించిన భవనంలోకి శుక్రవారం తరలించారు. ఈ సందర్భంగా నూతన భవనంలో సంస్థ చైర్మన్ సీఏ ప్రదీప్ చందర్, బిందు సతీమణి దంపతులు వేద మంత్రాల మధ్య యాగం హెూమాలు నిర్వహించి ఘనంగా నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ జిల్లా సిఏ విద్యార్థులకు కామర్స్ కోర్సులను అభ్యసించే విద్యార్థులకు కావలసిన విషయ పరిజ్ఞానం అందించడానికి నూతన భవనం అన్ని విధాలుగా ఉపయోగకరంగా ఉంటుందని జిల్లాలోని అన్ని వాణిజ్య సేవా సంస్థలను వివిధ పనులు చట్టాలపై ఉచిత అవగాహన అందించడానికి తోడ్పాటును అందిస్తుందని అన్నారు. వరంగల్ జిల్లాతోపాటు ఇతర జిల్లాలోని సిఏలకు విజ్ఞాన సమపార్జన సమకూర్చడం కోసమే నూతన భవనంలో అన్ని సమకూర్చడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో హరికష్ణ, సత్యనారాయణ, గోపీచంద్, రాజేంద్ర కుమార్, శ్రవణ్ కుమార్, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంగా రాఘవ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ధర్మసాగర్

మాజీ డిసిసిబి చైర్మెన్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జిపు ప్రసాద్ మాట్లాడుతూ జంగా రాఘవ రెడ్డి రాజకీయంగా అనేక పదవులు నిర్వహించాలని పేదలకు సేవ చేసే అవకాశాన్ని దేవుడు కలుగ చేయాలని కోరారు. అంతే కాకుండా ఆయనకు నిండు నూరేళ్ల అష్ట ఐశ్వర్యలు ఆ భగవంతుడు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు రొండి రాజు, జాలిగాపు వనమాల, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, గ్రామశాఖ అధ్యక్షులు జాలిగాపు దుర్గయ్య, కొత్తపెల్లి బిక్షపతి, సారజీ కుమార్, సురేష్, మండల ఉపాధ్యక్షులు వక్కల రవి, మండల మహిళా అధ్యక్షురాలు ఠాకూర్ ఉమా, అంకం రాజకుమారి, యామిని, కొంతం కొమురమ్మ, గ్రామ యూత్ అధ్యక్షులు కొలిపాక గణేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు గంగారపు శ్యామ్, యూత్ నాయకులు గాజే వెంకటేష్, పాపిరెడ్డి, రావుల భూపాల్‌రెడ్డి, రావులవేణు మహేందర్ రెడ్డి,మేకల రాజయ్య, బాపు రెడ్డి,నాగవెల్లి ప్రశాంత్, జానకిపురం ప్రశాంత్ పాల్గొన్నారు.

సంక్షేమానికి ప్రధాని పెద్దపీట

నవతెలంగాణ-మట్టెవాడ

కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీస్తా అన్న చందంగా సీఎం కేసీఆర్ తీరు ఉందని, అభివృద్ధిని గాలికి వదిలి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి టి అర్ యస్ ను బీఆర్ఎస్ గా మార్చి దేశాన్ని ఉద్ధరిస్తానని అంటున్నాడని హన్మకొండ బిజెపి పార్టీ బాధ్యులు మురళీధర్ విమర్శించారు. శక్తి కేంద్ర సభల ప్రారంభోత్సవ సమావేశాన్ని రత్న హెూటల్ ఎదురుగా నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రెండుసార్లు అధికారం చేపట్టిన నరేంద్ర మోడీ భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దారని ఉచిత గ్యాస్ మరుగుదొడ్లు రైతులకు ఎరువులు, సంక్షేమం కోసమే పని చేస్తూ ముందుకు వెళ్తున్నారని రాష్ట్రంలో వేల కోట్ల నిధులతో స్మార్ట్ సిటీ లను అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించారని చెప్పారు. రాష్ట్రంలో పరిస్థితి దుర్భరంగా ఉందని రైతులు గోసపడుతున్నారని, నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని కుటుంబ పాలన, నిరంకుశ, అవినీతితో అన్నివ్యవస్థలు భ్రష్టుపట్టించారని మండిపడ్డారు.

ఎన్నికల వాగ్దాలను తుంగలో తొక్కిన సీఎం కేసీఆర్

నవతెలంగాణ-గార్ల

ఆచరణ సాధ్యం కాని హమిలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన సియం కేసీఆర్ ఎన్నికల హమిలను తుంగలో తొక్కారని హైదరాబాదు పార్లమెంటు ఇన్‌చార్జ్ వాసుదేవరావు అన్నారు. స్థానిక బస్ స్టేషను ప్రాంగణంలో శుక్రవారం జరిగిన బిజెపి పార్టీ కార్నర్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఇంటి కొక ఉద్యోగం, దళితులకు దళిత బందు, మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతీ, పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి అరకొర గా పథకాలను అమలు చేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు.మండల పరిధిలోని రాంపురం చెక్ డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కు నిధులు మంజూరు అయ్యాయని టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్న బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కేటాయించిన నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర నాయకులు రావూక విమల్ కుమార్ జైన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు రామచంద్ర నాయక్,సొమ సుందర్, మండల అధ్యక్షుడు జస్వంత్ ఠాగూర్, నాయకులు నాగేంద్రబాబు, గుగులోత్ దేవా, రావూరి ప్రశాంత్, బుచ్చిబాబు, శేఖర్, చిరంజీవి, వీర్యా తదితరులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్ కేంద్రంలో దళిత జర్నలిస్టుగా పనిచేస్తున్న వేర్పుల మహేష్ ను కులం పేరుతో దూషించడమే కాకుండా జర్నలిస్టులుగా చేయడానికి మీ మాదిగ వాళ్లకు ఏం తెలుసురా అని అహంకారపూరితంగా మాట్లాడిన సిరికొండ విక్రమ్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బచ్చలి వెంకన్న, ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజేందర్, దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్యామ్ మహర్ లు డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం కులం పేరుతో దూషించిన సిరకొండ విక్రమ్ పై స్థానిక తొర్రూరు పోలీస్ స్టేషన్లో బాధితుడు వేల్పుల మహేష్ తో కలిసి వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళితులపై, దళిత జర్నలిస్టులపై, దళిత సంఘాలపై దాడులు అధికమవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కులం పేరుతో దూషించిన సిరికొండ విక్రమ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. జర్నలిస్టులనే కాకుండా ప్రతి గ్రామంలో దళితులు, దళిత జర్నలిస్టులు, దళిత సంఘాలపై దాడులు అధికమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి దళితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బచ్చలి వెంకన్న, ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంతం విజయేందర్, తోరూర్ మండల ఇంచార్జ్ మంద యాకమల్లు, దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోశాధికారి మహంకాళి శ్రీనివాస్, దళిత జర్నలిస్టులు పంతం సురేందర్, యాకస్వామి, నవీన్, గణేష్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారి వర్గాల ప్రయోజనాల కోసమే బడ్జెట్

ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం రోజున హన్మకొండ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో జనాభా దామాషాను విస్మరించి కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాల ప్రయోజనాలను కాపాడే విధంగా ఆర్థిక అసమానతలు పెంచేవిధంగా పార్లమెంట్ బడ్జెట్ ఉందని ఆయన ఎద్దేవా చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయాలని అదేవిధంగా తగిన నిధులు కేటాయించి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గిరిజన యూనివర్సిటీ లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఫిబ్రవరి 6వ తేదీన తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం తరపునరాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ దాదాపు మూడు లక్షల కోట్ల రూపాయలు ఆర్భాటంగా అంకెలరూపంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య వైద్య ఉద్యోగ ఉపాధి స్త్రీ శిశు సంక్షేమ రంగాలతో పాటు వ్యవసాయ, బీసీ సంక్షేమానికి, విద్యుత్ రంగానికి కేటాయించిన నిధులు వారి జనాభా నిష్పత్తి ప్రకారం ఏ మాత్రం సరిపోవటం లేదని ఒకరకంగా ఆర్థిక వ్యత్యాసాలను మరింత పెంచే విధంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. ప్రజల ఆర్థిక కొనుగోలు శక్తితో ముడిపడి ఉన్న విద్య వైద్య రంగాలను ప్రభుత్వ రంగంలో అభివృద్ధి చేయుటకు బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని అదేవిధంగా బీసీ జనాభా 50శాతం ప్రకారం వారి అభివద్ధికి బడ్జెట్లో 40 శాతం కేటాయించాలని,ప్రజలపై విద్యుత్‌చార్జీల భారం పడకుండా బడ్జెట్లో సవరణలు చేసి శాస్త్రమైన కేటాయింపులు విద్యుత్ రంగానికి కేటాయించాలని మరియు స్త్రీ శిశు సంక్షేమానికి ఇప్పుడు రూ.2130 కోట్లు రెట్టింపు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా 2018 ఎన్నికలలో చేసిన వాగ్దానం మేరకు డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని అమలు చేయాలి లేదా ఇంటి బంధు పథకం తెచ్చి ఇంటికో రూ.10లక్షలు ఇవ్వాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భతి నెలకు రూ.3016 ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి గడ్డం నాగార్జున మరియు పార్టీ సభ్యులు పొదిశెట్టి శ్రీనివాస్, మొలకల గీత, జెట్టి సరిత ,పల్నాటి నరసమ్మ, బొమ్మినేని రాము ,ఓదెల జయ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్పొరేటర్లను వేధిస్తున్న అధికార పార్టీ నేతలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హాత్ సేహాత్ జోడో యాత్రలో భాగంగా హన్మకొండ జిల్లాకాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి శుక్రవారం హన్మకొండ జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 5వ డివిజన్లో కొత్తూర్ పోచమ్మగుడి వద్ద కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేసి పాదయాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కేంద్ర రాష్ట్ర ప్ర భుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల చార్జ్‌షీట్‌ను, రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల రూపంలో చేరవేయడం జరిగింది. కార్పొరేటర్ ఆధీనంలో ఉండాల్సిన డివిజన్ కు సంబంధించిన కమ్యూనిటీ హాల్ మాజీ బిఆర్‌ఎస్ కార్పొరేటర్ తాడిశెట్టి వి ద్యాసాగర్ ఆధీనంలో ఎం దుకు ఉందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, జి ల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంకసరళ, జిల్లా ఏపీసీ చైర్మన్ డాక్టర్ పులి అనిల్‌కుమార్, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, బుజుగుం ఢ్ల రవీంద్ర కుమార్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పింగిలి కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ వడ్డేపల్లి లోని పింగిలి మహిళా ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), డిగ్రీ బిఏ , బీకాం, బీఎస్సీ మూడవ(3) సెమిస్టర్, పరీక్షల ఫలితాలను శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రమేష్ ,కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ డాక్టర్ చంద్రమౌళి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రామకృష్ణారెడ్డి పరీక్షా ఫలితాలను క్యూఆర్ కోడ్ సహాయంతో విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రమేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలో గల ఏకైక మహిళ స్వయం ప్రతిపత్తి కళాశాల పింగిలి కళాశాల ఉన్నత స్థాయికి రావాలని, దానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. పేద, మధ్యతరగతి ఆడ పిల్లలు అభివృద్ధిలోకి రావడానికి పింగిలి కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు చేస్తున్న కృ షిని అభినందించారు. డిజిటల్ వాల్యుయేషన్ ద్వారా పేపర్లను దిద్ది క్యూఆర్ కోడ్ ద్వారా ఫలితాలను విడుదల చేసిన కళాశాల అయినా పింగిలికళాశాల ప్రిన్సిపల్ కంట్రోలర్ అదనపు కంట్రోలర్లను అభినందించారు. జిజ్ఞాస లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన మైక్రో బయాలజీ, ప్రభుత్వ పాలన శాస్త్రం విభాగాల అధిప తులను, విద్యార్థులను అభినందించారు.

పింగిలి కళాశాలలో రాబోయే రోజులలో రీసెర్చ్ సెంటర్‌గా అభివద్ధి చెందడానికి అర్హత కల అధ్యాపకులు అందరికీ రీసెర్చ్ సూపర్వైజర్లుగా అవకాశం కల్పించడానికి తన వంతు కషి చేస్తానని తెలుపుతూ పింగిలి మహిళా ప్రభుత్వ కళాశాలను ప్రభుత్వ యూనివర్సిటీగా మార్చడానికి మనందరం కలిసి పనిచేయాలని కోరినాడు. ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర మౌళి మాట్లాడుతూ మొత్తం బిఏ, బీకాం, బీఎస్సీ మూడో సెమిస్టర్ విద్యార్థులు 440 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 261మంది మొత్తంగా 59.3 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సకాలంలో విద్యార్థుల రిజల్ట్ అందించినందుకు కంట్రోలర్‌ను అడిషనల్ కంట్రోలర్లను అభినందించారు. కళాశాలకు విచ్చేసిన వైస్ ఛాన్సలర్ మొదట కళాశాల ఎన్సిసి మహిళా విభాగం గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎన్సిసి క్యాడెట్ల పరేడ్ ను అభినందించాడు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రామకష్ణారెడ్డి అడిషనల్ కంట్రోలర్లైన డాక్టర్ రేణుక, శిరీష, డాక్టర్ పార్వతి, డాక్టర్ కల్పన, కళాశాల అధ్యాపకురాలు, వినయ్ కుమార్, మహమ్మద్ రఫీ, ఎన్సిసి క్యాడేట్స్ సీనియర్ అండ్ ఆఫీసర్ అవంతి,దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పాదయాత్రను విజయవంతం చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామపంచాయితీ సిబ్బంది సమస్యల పరిష్కారానికై సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 12న పాదయాత్ర పాలకుర్తిలో ప్రారంభమవుతుందని, కావున ప్రారంభ సభకు జిల్లాలోని పంచాయితీ సిబ్బంది మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పాదయాత్ర వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ నాయకత్వంలో పాదయాత్ర పాలకుర్తిలో ప్రారంభమై ఫిబ్రవరి 28న హైదరాబా దులోని ఇందిరాపార్కులో ముగుస్తుందని తెలిపారు. 17 రోజులపాటు 300 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చిందని, లేబర్ కోడ్ లు గ్రామపంచాయితీ సిబ్బందికి నష్టమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అశాస్త్రీయంగా జీవో నెంబర్ 51 ద్వారా కార్మికులకు మల్టీపర్పస్ విధానంతో కనీస వేతనం 8500 గా నిర్ణయం చేసిందని విమర్శించారు. 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హెూదా కల్పించాలని, పంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వాలని, దళిత బందు పథకం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రత్నం అశోక్, బండ్ల అప్పిరెడ్డి లతో పాటు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రుణమాఫీకి సరిపడ బడ్జెట్లో నిధులు పెంచాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గఢ్

తెలంగాణ రాష్ట్ర రైతులకు పంట రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలి, రుణమాఫీలకు సరిపడా బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు.ఏకకాలంలో రుణమాఫీలు చేయాలని, బడ్జెట్లో రుణమాఫీకి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాట్లాడుతూ 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.26,831 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించినప్పటికీ, ప్రభుత్వ వ్యయ వాల్యూమ్ -2లో వ్యవసాయానికి రూ.20,890 కోట్లు మాత్రమే కేటాయించబడ్డాయి. ఆర్థిక మంత్రి చెప్పిన పద్దు పరిశీలించిన అందులో రైతుల రుణ మాఫీకి రూ.6,385 కోట్లు కేటాయించారు. లక్ష రూపాయలలోపు రుణాలు మాఫీ చేస్తామని 2018 ఎన్నికల్లో హామి ఇచ్చారు. ఈ నిధులతో రైతుల రుణాలు మాఫీ కావు. ఇప్పటికే అనేక జిల్లాల్లో రైతులు డిఫాల్టర్లుగా మారారు. కావున ఏకకాలంలో రుణమాఫీ నిధులు పెంచాలి. రైతుబంధుకు రూ.15,075 కోట్లు, రైతుబీమాకు రూ.1,589 కోట్లు కేటాయింపు చూపారు. ఈ 3 పద్దుల మొత్తం రూ. 23,049 కోట్లకు చేరుకుంది. ఇక మిగిలింది. రూ.3,332 కోట్లు మాత్రమే. ఈ బడ్జెట్‌లో పరిశోధనలకుగాని, ప్రకృతివైపరీత్యాల పరిహారం చెల్లింపుకుగాని, హార్టికల్చర్ అభివృద్ధికిగాని పెద్దగా కేటాయింపులు లేదు. ఆయిల్ ఫామ్ తోటల పేంపుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి లక్షల ఎకరాలలో వేయిస్తామని, రైతులకు 50 శాతం నుండి 90 శాతం రాయితీ ఇస్తామని ప్రకటన చేసి దానికి తగిన నిధులు కేటాయించలేదు. రైతు బీమాను 18-59 నుండి 18-70 సంవత్సరాలకు వరకు పెంచాలని రైతు సంఘాలు పెద్దఎత్తున ఆందోళనలు చేశాయి. కౌలు రైతులకు ఏ పథకం ప్రకటించలేదు. ఈ బడ్జెట్‌లో ఆ ప్రతిపాదనలు లేవు. ప్రకృతి వైపరీత్యాల పరిహారాన్ని పూర్తిగా మినహాయించారు. కోతులు, పందులు, ఎలుకలు, అడవీ జంతువుల బెడద వలన లక్షలాది ఎకరాలలో పంటలు దెబ్బతింటున్నాయి. వీటి నివారణకు బడ్జెట్ కేటాయింపులులేవు. అటవీశాఖ నిర్లిప్తంగా ఉంది. మార్కెట్ జోక్యం పథకానికి, తక్కువ ధరలకు అమ్మినప్పుడు రైతులకు బోనస్ చెల్లించడంపై కేటాయింపులు లేవు. ప్రస్తుతం వ్యవసాయ పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. కల్తీ, నాణ్యతలేని విత్తనాలవలన ఏటా 4, 5 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతింటున్నాయి. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలి. పంటల బీమాను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలి.పై పరిస్థితుల దృష్టా వ్యవసాయ బడ్జెట్‌ను రెట్టింపు చేయాలని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, ఎండి శంషుద్దీన్, ఎ దంతూరి రాజు, రవి, ఆకుల సారంగం, వేల్పుల చిన్న రాములు, తాటికాయల కుమారు, ఆకుల బలరాములు, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి కుట్టు శిక్షణ దోహదం : కలెక్టర్

నవతెలంగాణ-దేవరుప్పుల

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ మహిళా సాధికా రతకు స్వయం ఉపాధికి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య పేర్కొన్నారు.మండల కేంద్రంలో మహిళలకు డిఆర్డిఏ ఆధ్వర్యంలో అందిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్య, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు తో కలిసి శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా మహిళల ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటగా పాలకుర్తి నియోజకవర్గంలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని అందుకు ఒక్కొక్కరికి 17 వేల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. మహిళలను శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ అనంతరం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం కుట్టు మిషన్ అందిస్తుందని తెలిపారు.పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక దృష్టి సారించి కుట్టుమిషన్ శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం,డిఆర్డిఏ ఏపిడి నూరుద్దీన్,తహసిల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి,ఎంపీడీవో సురేష్ కుమార్,ఏపీఎం వెంకట్ రెడ్డి,స్థానిక సర్పంచి ఈదునూరి రమాదేవి,ఎంపీటీసీ తోటకూరి రేణుకా కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ అవయవ పరికరాల కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దివ్యాంగులకు ఉపయోగపడే కృత్రిమ అవయవాల పరికరాల తయారీ కేంద్రా న్ని హన్మకొండ కాకాజీ కాలనీలో వెంకటేశ్వర ఆర్థో కేర్ హాస్పటల్‌ను ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యనిపుణులు, ఐఎంఎ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి. కాళీప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ రాజధానిగా పేరుపొందిన వరంగల్ ప్రాంతంలో దివ్యాంగుల కోసం కత్రిమ అవయవాల పరికరాలు కేంద్రాన్ని స్థాపించడం గొప్ప విషయమని ఈకేంద్రం దివ్యాంగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం విభాగం డాక్టర్ రంజిత్ రెడ్డి, డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కేంద్రంలో కాళ్ల చేతులు కోల్పోయిన వారికి జర్మన్ టెక్నాలజీతో కృత్రిమ అవయవాలు తయారు చేసి అందిస్తామని, పక్షవాతం పోలియో మోకాలు, పాదాల నొప్పులు సంబంధించిన వారికి చికిత్స చేయడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా డయాబెటిస్ ఫుట్‌కేర్ యూనిట్ కూడా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల సామాజిక వేదిక వ్యవస్థాపకులు బిల్ల మహేందర్, ఎం.సత్యారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-హనుమకొండ



ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తోపాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా అన్ని రంగాల్లో రాణించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ 31 డివిజన్ కార్పొరేటర్ మామిళ్ల రాజు అన్నారు. శుక్రవారం హ నుమకొండ న్యూశాయంపేటలోని ప్రభుత్వఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ బుక్స్ స్టడీ మెటీరియల్ ను తన సొంత ఖర్చుతో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు మంచి నాలెడ్జ్ పెంచేలా ఈ బుక్స్ ఎంతోఉపయోగపడుతుందని మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కొరారు. ప్రతి విద్యార్థి జి పి ఎ 10 సాధించేలా క్రమశిక్షణతో చదువుకోవాలనివిద్యార్థులను కోరారు.

ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎన్‌ఎం.స్వామి, పరశుల ఉపాధ్యాయులు సిహెచ్ రవీందర్‌రాజు, డి.కిరణ్‌కుమార్, పుష్పలత, సుమలత దేవమణి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-దామెర

దామెర మండలం ఓగులాపూర్‌లో రూ.10 లక్షల విలువ గల సిసి రోడ్ పనులను గ్రామ సర్పంచ్ కేతిపెల్లి సరోజన స్థానిక ఎంపీటీసీ శ్రీలత రాధాకృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి నిధులను అందించిన ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, మండల దళిత బంధు చైర్మన్ గారికె కష్ణమూర్తి, దాడి మల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్ బొల్లు రాజు, గట్లవిష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని రాయపర్తి గ్రామంలో శుక్రవారం పరకాల ఎమ్మెల్యే ఆశీస్సులతో గ్రామ సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి ఆధ్వర్యంలో బొద్రాయి నుండి పద్మశాలి సంఘం వరకు 60 లక్షలతో సిసి రోడ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నడికూడ ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో శుక్రవారం రూ.10 లక్షలతో ప్రారంభించడం జరిగిందని మిగతా రూ.50లక్షలతో రోడ్లన్నీ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, గ్రామ ఎంపీటీసీ పర్నం శ్రీలత మల్లారెడ్డి, సర్పంచ్ల ఫోరం నడికుడ మండల అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రుణపడి ఉంటాం

నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్-కాజీపేటలో నెలకొల్పుతున్న పిరియాడికల్ ఓవర్ హాలింగ్ షెడ్ రైల్వే వ్యాగన్ మాన్యు ఫ్యాక్చరింగ్ ప్రాజెక్టుగా అప్ గ్రేడ్ చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవకి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునారి శేషు ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిఓహెచ్ ని రైల్వే వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాజెక్టుగా అప్ గ్రేడ్ చేసి రూ.521 కోట్లను కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రాజెక్టు కోసం 150 ఎకరాల భూమిని కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి వరంగల్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు వలన వేలాది ఉద్యోగాల కల్పన జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే కాజీపేట జంక్షన్‌ని రైల్వే డివిజన్ గా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు .కాజీపేట రైల్వే డివిజన్ సాధించే విధంగా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని పుట్ట కోట బజార్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్న అమరబోయిన శివ రాం ప్రసాద్ (58) ఖమ్మం నగరంలోని బ్యాంక్ కాలనీ లో తన స్వగృహంలో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు.శివ రాం ప్రసాద్ సిపిఎం అనుబంధ ఉపాధ్యాయ సంఘం యూటిఎఫ్ లో సీనియర్ నాయకులు గా చురుకైన పాత్ర పోషిస్తూ మండల కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నారు.శివ రాం ప్రసాద్ ఇదే మండలంలో బుద్దారం పాఠశాలలో 9 సంవత్సరాలు, బిఆర్ ఎస్ తండాలో కొంత కాలం పని చేసి ప్రస్తుతం పుట్టకోట పాఠశాలలో పని చేస్తున్నారు.శివరాం ప్రసాద్ మృతదేహం పై యూటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శి మాచర్ల సుందర్ కుమార్,పి.భాస్కర్ జిల్లా నాయకులు జి.భద్రు నాయక్, జవ్వాజి నరసింహరావు తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శివ రాం ప్రసాద్ అకాల మరణం పట్ల మండలానికి చెందిన పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు యం.శివ, యం.రామచంద్రు,జి.వీరు, భోజ్యా తదితరులు పూల మాల లతో నివాళులు అర్పించారు.

ఎర్రబెల్లిని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలను అభివృద్ధి పరిచి జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య లు అన్నారు.హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నల్ల మాస ప్రమోద్ లతో కలిసి వారు మాట్లాడుతూ ప్రజాభిమానం కలిగి, ఓటమి ఎరగని ఎర్రబెల్లి వంటి నికార్సైన నాయకున్ని రేవంత్ రెడ్డి దుర్భాషలాడడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి ఐరన్ లెగ్గుతో సమానమని,ఏ పార్టీలో వెళ్లిన ఆ పార్టీ నాశనం కావడం ఖాయమన్నారు. సీనియర్లను కాదని అప్పుడే వచ్చిన నాయకుడిని టీపిసిసి అధ్యక్షునిగా నియమించడంతో ఆ పార్టీ పతనం మొదలైందన్నారు.

నియోజకవ ర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతున్న ఎర్రబెల్లిని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ గుగులోత్ శంకర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు జలీల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండాల నర్సయ్య, అంకుష్, కొమరయ్య, కుర్ర శ్రీనివాస్, దొంగరి శంకర్, విస్సంపల్లి బాలకృష్ణ, ఎర్ర సంపత్, రాయిశెట్టి వెంకన్నరాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.